# డేంజరస్ మేన్

గంటి రమాదేవి కథ

**క్షణాల్లో ప్రాణాలు తీసే ఆ హంతకుడి కథ అడ్డం తిరగడానికి కారకులెవరు?**

రామ్‌కింకర్ ఆమె వైపు ఆశ్చర్యంగా చూసి అన్నాడు. "మళ్ళీ చెప్పండి"

"మా వారి పేరు పతంజలి. మీరు పేరు వినే వుంటారు. కోటీశ్వరుడు. ఇక్కడే స్థిరపడాలని మద్రాసునుంచి వచ్చేసాం."

"అది కాదు. ముందు మీరు చెప్పిన మాట..."

"మా వారిని చంపాలి" అంది యధాలాపంగా, ఆమె.

నాగుల కోనలో పట్టపగలే కోడెత్రాచులు నాట్యం చేస్తూ వుంటాయట. అక్కడికి వెళ్ళి యథేచ్ఛగా నృత్యంచేసే ఆ పాముల్ని చూడాలన్న చిరకాల వాంఛ, ఎదురుగా వున్న ఆమెను చూస్తే ఆ వాంఛ తీరిన తర్వాత కలిగే 'థ్రిల్' కలుగుతోంది రామ్‌కింకర్‌కు.

పతంజలి పేరు ఆంధ్రదేశంలో విననివారుండరు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఎన్నో హిట్ చిత్రాలు తీసాడు. ఆయన చెయ్యిపడిన ఏ పిక్చరైనా హిట్ కావలసినదే! కనకవర్షం కురవవలసినదే! మద్రాసు వదలి ఇప్పుడు హైదరాబాద్‌లో స్థిరపడాలని కొన్ని రోజుల క్రితమే వచ్చాడు.

"పతంజలి మీకేమవుతారు?"

"నా భర్త"

"మీ పేరు...'

"మేఘన..."

పరిశీలనగా చూశాడు రామ్‌కింకర్. పాలరాయిలా నున్నగా వున్న వళ్ళు. నల్లటి పొడవైన జుట్టు. వయసు చెప్పడం కష్టం. ఇరవై అయిదు నుంచి నలభై వరకు ఎంతైనా



వుండవచ్చు. ఆమె కణకణంలోను డబ్బు తాలూకు హుందాతనం, అందం, మెరుపు స్పష్టంగా కనపడుతున్నాయి.

ఆమె మళ్ళీ అంది.

''మా వారిని చంపాలి. ఆయన చస్తే కొన్ని కోట్ల రూపాయలు నాకు వస్తాయి. ఆయన చావు అనుమానాల్ని రేకెత్తించేదిగా వుండకూడదు. ఐ డోన్ట్ వాంట్ ఎనీ

కంబేక్స్..."

రావ్ఃకింకర్ 'రేట్ ఇన్వెస్టిగేటింగ్ ఏజె న్సీ యజమాని'. ఒక్కడే ఆపరేట్ చేస్తూ వుంటాడు. మామూలు ఎత్తులో, పర్వసాధారణంగా కనిపిస్తాడు. అతనో డిటెక్టివ్ అంటే, డిటెక్టివ్ ఇమేజ్ మనసులో గాఢంగా ముద్రించుకున్న మన కుర్రకారు వప్పుకోరు. మేగ్జిమమ్ రెవిన్యూ డిపార్ట్‌మెంట్ యుడీసీ అంటే వప్పుకుంటారు.

రావ్ఃకింకర్ గురించి లోకానికి తెలియని దొకటుంది. అతనిది మూడో వివాహం. మొదటి భార్య నదిలో మునిగి చనిపోయింది. "వెర్రిముండ! కార్తీకమాసాల స్నానాలంటూ వెళ్ళి నదిలో మునిగిపోయింది. మహాభక్తురాలు" అంటాడు రావ్ఃకింకర్.

రెండవ భార్య గ్యాస్ సిలిండర్ బరస్ట్ అయిపోయింది. "అసలీ ఆయిల్ కంపెనీలు తక్కువ నాణ్యత వున్న సిలిండర్లు ఇస్తున్నారు. ఆ లో–క్వాలిటీ సిలిండరు హైక్వాలిటీ నా వైఫ్‌ను చంపేసాయి" అంటాడు.

ఆ ఇద్దరి భార్యల తాలూకు జీవితభీమా మొత్తం భారీగా అతనికి అందింది.

రెండో భార్య పోయినప్పుడు ఇన్సూరెన్స్ వాళ్ళు ఇన్వెస్టిగేట్ చేయించారు.

రావ్ఃకింకర్ దొరకలేదు. బట్—

రావ్ఃకింకర్ ఈజ్ ఎ కిల్లర్!

ఆ విషయం అండర్ వరల్డ్‌లో కొందరికే తెలుసు.

చట్టానికి వెయ్యి కళ్ళుండవచ్చు. ఆ వెయ్యికళ్ళను రెండువేల చేతులతో మూయగల 'ట్రిక్' రావ్ఃకింకర్. ఇనుప చట్రంలాంటి అతని మెదడులో ఎన్నో ఆలోచనలు. ఆ ఆలోచనల రూపు కూడ కనిపెట్టలేరు సామాన్యులు. పాముల పుట్టలాటి అతని మనసులో అసంఖ్యాకంగా వున్న విషనాగులు బుసలు లోకానికి వినబడవు.

"మా RIA (Rat Investigating Agency) గురించి ఎవరు చెప్పారు?" రావ్ఃకింకర్ అడిగారు.

"మా స్టూడియోలో పనిచేసే ఫైట్ మాస్టర్ గోవింద్..." మేఘన అంది.

గోవింద్ రూపం రావ్ఃకింకర్ మనోఫలకం మీదికి వచ్చింది. మైక్‌టేసన్‌లాటి పర్సనాలిటీ, వెస్టిండీస్ క్రికెట్ ఆటగాడు పాటర్సన్ ముఖమూ, చింపాంజీ నడకా. గోవిందు బోర్న్ క్రిమినల్.

అటువంటి వాడితో ఈవిడకు పరిచయమా!

పిచ్చిదానిలా వుంది.

వాడు మోస్ట్ డేంజరస్ మేన్!

"మీ ఫీజు?" అడిగింది మేఘన.

సన్నగా, పొడుగ్గా వున్న ఆమె చేతివేళ్ళను, నెయిల్ పాలిష్ వేసిన ఆమె వాడి అయిన గోళ్ళను చూస్తూ అన్నాడు రావ్ఃకింకర్.

"ఇది మర్డర్ కేస్. చాలా పకడ్బందీగా చెయ్యాలి. ఏ మాత్రం బయటకు పొక్కినా ప్రమాదం..."

"ప్రొఫెషనల్‌గా చేస్తారనే మీ దగ్గరకు వచ్చింది. మీ ఫీజు?..." రెట్టించింది మేఘన.

"యాభై వేలు.. పదివేలు ఎడ్వాన్సు!"

"ఒకే. చెక్ ఇస్తాను..."

రావ్ఃకింకర్ మెదడులో 'డేంజర్' సిగ్న

ల్పి వెలిగాయి. ఆమె చెక్ ఇస్తే, బ్యాంకు ద్వారా మాత్రమే డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. అంటే లింక్ ఏర్పరుచుకున్నట్టే... కాని... కొన్ని క్షణాలు రావ్‌కింకర్ బుర్ర తీవ్రంగా పనిచేసింది.

అందమైన ఆడది. కోట్లకు వారసురాలు కాబోతూ వుంది. చేయించేది హత్య. చేపను ఎరవేసి 'హుక్' చేసి పట్టినట్లు పట్టాలి.

మేఘన ముందు ఏభై వేలిస్తుంది. తర్వాత తను ఎప్పుడడిగినా డబ్బు ఇస్తుంది. 'లింక్' వుంది కదా. బెదిరించవచ్చు. రావ్‌కింకర్ ఒకసారి ఆమె వంక చూసాడు.

మిలమిల మెరిసిపోయే ఆమె శరీరం, అతనిలో తీయని జ్వాల లేపింది.

ఇప్పుడు లాభంలేదు. ఆమెవైపు ఏ దుర్బుద్ధితో చూసినా, ఉరంగ్ ఉటాంగ్‌లాంటి గోవింద్‌కు చెప్పి, తన మెడ పుటుక్కున విరిపించేస్తుంది.

అవకాశం చెక్ రూపంలో వస్తూ ఉంది. పతంజలి పోయిన తర్వాత నెమ్మదిగా తన అసలు రూపం చూపిస్తాడు. మనీ ప్లస్ మగువ. ఇక అప్పుడు ఈ Rat Investigating Agencyతో ఇక పనిలేదు.

మూడో భార్య పేరు మీద ఇన్సూరెన్స్ చేసి దాన్ని చంపక్కర్లేదు. ఈసారి డౌటే. ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్ళు దీనిలో చచ్చిన ఎలుక వుందని వాసన పసిగట్టేసి, కటకటాల వెనక్కు నెట్టొచ్చు.

బట్—


మేఘన తిరగబడితే. తను కూడా పతంజలి కేసులో ఇరుక్కుంటాడు.

అప్పుడు అనుభవించడానికి మేఘన వుండదు. ఆమె ఇచ్చిన డబ్బు వుండదు. మూడో పెళ్ళాం తన దారి తను వెతుక్కుంటుంది.

ఏం చెయ్యాలి?

రావ్‌కింకర్ లాంటి క్రిమినల్ బ్రెయిన్లకు ఆలోచనలు కోకొల్లలు. ఇట్టే తట్టింది.

పతంజలి యాక్సిడెంటులో చస్తాడు. ఆ



కేసుతో తనకేమీ సంబంధం వుండకూడదు అది ఫస్ట్ అండ్ ఫోర్ మోస్ట్.

రెండు — మేఘన డబ్బు కావాలి. — ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో!

మూడు — మేఘన శరీరంపై ఆధిపత్యం!

నాలుగు — గోవిందా గాడి నుంచి రక్షణ!!

ఇవన్నీ — మేఘన విపరీతంగా భయపడినప్పుడే సాధ్యం—

"ఎస్. మేడమ్! చెక్ మిసెస్ రామ్‌కింకర్ పేరు మీద ఇవ్వండి—" అన్నాడు.

"ఓకే" అని హేండ్‌బ్యాగ్‌లో నుంచి చెక్‌బుక్ తీసి పది వేలకు చెక్ రాసి ఇచ్చింది.

"పేరు మీరు రాసుకోండి"

"వద్దండీ — అదీ మీరే రాయండి—" అన్నాడు.

ఆ చెక్ ఒక ఎవిడెన్స్. తన చేతిరాత దాని మీద వుండకూడదు. ఇరుక్కుంటే మూడో పెళ్ళాం ఇరుక్కుంటుంది. పోనీ — ఈ ఆడవాళ్ళను పని వున్నంతవరకే వాడుకోవాలి. తర్వాత ఎవత్తెలా పోతే ఎవడిక్కావాలి?

మేఘన చెక్‌మీద 'మిసెస్ రామ్‌కింకర్' పేరు రాసి తిరిగి ఇచ్చింది.

"పని ఎప్పుడు మొదలు పెడతారు?" అంది లేస్తూ.

"ముందు కొంత స్టడీ చెయ్యాలి..."

"అదేదో త్వరగా చెయ్యండి. ఐ వాంట్ మనీ అర్జంట్లీ..."

* * *

రామ్‌కింకర్ తన Rat Sense తో పతంజలి గురించి వివరాలు తెలుసుకున్నాడు

పతంజలి పెద్ద నిర్మాత, దర్శకుడు, కోట్లకధిపతి అయినా చాలా మామూలు అలవాట్లున్న మనిషి.

అతనికి, మామూలుగా కోటీశ్వరులలో వుండే అలవాట్లు లేవు. ఫక్తు శాఖాహారి. తాగుడు అలవాటు అసలే లేదు.

బయట ఎక్కడా భోజనం చెయ్యడు. ఫుడ్‌లో 'పాయిజన్' కలిపి చంపడం రూల్డ్ ఔట్.

తాగడు కాబట్టి, యాక్సిడెంటల్‌గా రోడ్డు మీద చంపడం సులభం కాదు. తాగి కారు నడిపే అలవాటున్న వాళ్ళయితే కన్విన్సింగ్‌గా వుంటుంది, రోడ్డు ప్రమాదమయితే...

పతంజలికి ఒక వీక్‌నెస్ వుంది. తన పిక్చర్లలో పనిచేసే హీరోయిన్సుతో రొమాంటిక్ లింక్స్ ఉన్నాయట. ఇది ఫేక్టో, రూమరో ఎవరూ చెప్పలేకపోతున్నారు. గ్యాసిప్ కావచ్చు. అయినా ఇది తన పనికి ఉపయోగపడదు.

పతంజలిని తన వాడిగా చేసుకోవడంలో విఫలమయిన ఏదో హీరోయిన్ అతన్ని పిస్టల్‌తో కాల్చవచ్చు. కాని ఇది ప్రోబబుల్‌గా లేదు.

రామ్‌కింకర్ బుర్రలో మెరుపులా ఒక ఆలోచన వచ్చింది.

ఆ సాయంత్రం మేఘనను కలుసుకుని తన ప్లాన్ చెప్పాడు.

ఆమె అంది.

"ఇది నా మెడకు చుట్టుకోకుండా

మాడు''

* * *

ఇప్పుడు తీవ్రవాదం మన చుట్టూ వ్యాపించింది. బాగా పేరున్నవాళ్ళను, డబ్బున్నవాళ్ళను వీళ్ళు బెదిరించడం లక్షలకు లక్షలు వసూలు చేయడం, మొండిఘటాలైతే చంపేయడం మామూలు అయిపోయింది

పతంజలికి కూడా ఇలాటి ఉత్తరాలు అందుతాయి. రావ్‌కింకర్ చెప్పడం ఆపి ఆమెవైపు చూశాడు. మేఘన లిప్‌స్టిక్ రాసిన పెదాలను తడి చేసుకుంటూ అంది.

''అవి ఎవరు రాస్తారు?''

''నేనే రాయిస్తాను. వారానికి ఒకటి వంతున మూడు వారాలు... నాలుగో వారంలో పతంజలి దేహాంతానికి ముహూర్తం''

''ఎలా చేస్తావు?''

''ఆయన స్టూడియోకి రోజూ ఎలా వెళతారు?''

''కారులో?''

''రూట్...''

''మీకు తెలుసుగా నేం బంజారాహిల్స్ లో వుంటామని''

''తెలుసు. అక్కడ అంతా పెద్దపెద్ద వాళ్ళుంటారు. ఇంతమంది వున్నా ఒక్కోచోట జనసంచారమే వుండదు. సాయంత్రం మరీ పలచగా వుంటారు — ఆయన సాయంత్రం ఇంటికి వస్తారా?''

''ఆయన బయట భోజనం చెయ్యరు. రెండు గంటలకు ఇంటికి వస్తారు. భోజనం చేసి కొంతసేపు విశ్రమించి సాయంత్రం ఆరున్నరకు స్టూడియోకు బయలుదేరుతారు. తియ్యబోయే చిత్రాలను స్క్రిప్ట్, స్టోరీ డిస్కస్ చేస్తారు. ఒక్కోసారి మ్యూజిక్ గురించి చర్చిస్తారు...''

''తిరిగి ఇంటికి ఎప్పుడు వస్తారు?''

''పదిన్నరకు — ఎప్పుడూ ఆ టైము దాటదు...''



## కాలం!

అయోమయంగా మాస్టూ భర్తతో చెప్పింది సీతారత్నం ''ఇదేం కాలమో! ఖర్మ, మనబ్బాయి ఎదురింటి అమ్మాయిని పెళ్ళాడతానని మంకుపట్టుపడుతున్నాడండీ.''

''ఈకాలం పిల్లలు మనమాట వింటారా! అలానే చేద్దాం.''

''మీ మతిమరుపు మండిపోనూ... వాడికిప్పుడు ఆరేళ్ళే గదండీ!''

—జి.లలిత (ఒంగోలు)

''గుడ్— స్టూడియోలో ఎక్కడ పార్క్ చేస్తారు కారును...''

''ఫ్లేమింగ్ రెడ్ చెట్టు క్రింద...''

రావ్‌కింకర్ రెండు నిమిషాలపాటు ఆలోచించాడు.

''కొంచెం రిస్కులో కూడుకున్న పని, మీ స్టూడియోకు ప్రహరీగోడ వుందా?''

మేఘన స్టూడియో ప్లాను వేసి చూపించింది.

''బాగుంది. స్టూడియో దక్షిణ భాగంలో చెరువు వుంది. అక్కడ లైట్లు లేవు. మన అదృష్టవశాత్తు ఈ 'ఫ్లేమింగ్ రెడ్' చెట్టు అక్కడే వుంది''

మేఘన అసహనంగా అంది.

''పని ఎప్పుడు మొదలెడతావ్?''

''మూడు వారాల తర్వాత... ముందు లెటర్స్ పోస్టు చెయ్యాలి కదా''

''తర్వాత—''

రావ్‌కింకర్ ఆమె దగ్గరగా జరిగి అన్నాడు.

''పతంజలి కారులో టైంబాంబు పెడతాను. చాలా చిన్న బాంబు. రేడియేటర్ సమీపంలో పెడతాను. కారు స్టార్ట్‌చేసి మీ ఇంటికి వచ్చే దారిలో ఏడు కిలోమీటర్ల దూరంలో 'అప్' వస్తుంది. ఆ 'అప్' కనీసం ఒక కిలోమీటరు వుంటుంది. అక్కడ పతంజలి కారు భగ్గుమంటుంది. అతను బుగ్గి అవుతాడు—''

''బెదిరింపు ఉత్తరాలకు లొంగిపోయి డబ్బిస్తానంటే?''

రావ్‌కింకర్ ఆలోచించి అన్నాడు. మళ్ళీ తనే అన్నాడు.

''పతంజలి నీతో డబ్బు విషయాలు మాట్లాడతాడా?''

''ఫైనాన్స్ అంతా నేనే మేనేజ్ చేస్తాను...''

''అయితే ఫర్వాలేదు. ఎలాగూ నీ దగ్గరకే వస్తుంది కాబట్టి, తీవ్రవాదులకివ్వవలసిన డబ్బు ఇవ్వవద్దని చెప్పు—''

మేఘన తలూపింది.

రావ్‌కింకర్ వెకిలిగా నవ్వుతూ అన్నాడు —''మీరు రాసుకున్న పెర్ఫ్యూమ్ చాలా బాగుంది''

* * *

రావ్‌కింకర్ తన ప్రణాళిక అమలుపరిచాడు. పతంజలికి మొదటి లెటర్ అందింది

''యువకుల బలహీనతలను సొమ్ము చేసుకుంటున్న సూపర్ డైరెక్టర్ పతంజలీ! మాకు పదిలక్షలివ్వకపోతే నీకిక పతనమే. మిగిలిన వివరాలు ఫోనులో.

ఇట్లు
యునైటెడ్ టెర్రరిస్ట్ గ్యాంగ్''

వారం తర్వాత మళ్ళీ ఇంకో ఉత్తరం రాశాడు. అలా రాసేటప్పుడు తన చేవ్రాలు గుర్తుపట్టకుండా వుండేందుకు న్యూస్ పేపర్‌లో అక్షరాలు కట్‌చేసి అతికించాడు.

''ఒరే! ఎలకా! ఫోనులో చెప్పిన చోటికి డబ్బెందుకు ఇవ్వలేదురా! నిన్నింక క్షమించము.

ఇట్లు
యు.టి.జి.''

మరో ఆరురోజులాగి మరో ఉత్తరం రాశాడు.

"ఒరే! ధర్మకేంద్రా! దర్శక ముత్యమా! నీకు మూడింది. ఇదే ఆఖరి వార్నింగ్. నిన్ను బాంబులతో చంపుతాం.

ఇట్లు
యు.టి.జి."

ఈ ఉత్తరాలన్నీ పతంజలికి అందినట్లు మేఘన చెప్పింది.

పతంజలి ధైర్యంగా వున్నట్టు కూడా చెప్పింది. పోలీసులకు చెప్పలేదు.

మరో మూడురోజులాగి—

రావ్‌కింకర్ తన పని మొదలుపెట్టడాని కి నిర్ణయించాడు. ఫోనుచేసి మేఘనను పిలిపించాడు.

"చూడండి మేడం పతంజలి చావు ఆ టెర్రరిస్ట్‌ల మీదకు వెళ్ళేలా ఎవిడెన్సు 'క్రియేట్' చేసాం. పోలీసు ఇంటరాగేషన్లో మీరీ వుత్తరాలు ప్రొడ్యూస్ చేసి 'మేనేజ్' చెయ్యాలి. ఈ రాత్రి పతంజలి ఇంట్లోంచి బయలుదేరిన తర్వాత నాకు ఫోను చెయ్యండి

'పతంజలీ మూవీ స్టూడియోస్' దక్షిణ వైపున్న చెరువులో నుంచి నేను ఈదుకుంటూ అక్కడ ప్రవేశిస్తాను. రాత్రి కాబట్టి ఎక్కువ జనం వుండరు. కారులో టైంబాంబు ఫిక్స్ చేస్తాను. స్టూడియో నుంచి 'అప్' రోడ్డుకు రావడానికి 5 నిమిషాల నలభై మూడు సెకన్లు పడుతుంది. ఆరునిమిషాల ముప్పైసెకన్లలో పేలేటట్టు ఏర్పాటుచేస్తాను. అంటే కారు ఇంజను స్టార్ట్‌చేసిన ఆరున్నర నిమిషాలలో ఆ కారు, కారులో వున్న పతంజలీ భస్మీపటలమవుతా రు. ఆ తర్వాత పోలీసులతో 'కొంచెం' మేనేజ్ చేస్తే, ఆస్తి మీది. ఆనందం నాది"

"5 నిమిషాల నలభై మూడు సెకన్లని ఎలా చెప్పగలరు?" అంది మేఘన.

"పతంజలి కారు వేగంగా నడపడు. ఆయన ముప్పైఅయిదు, నలభై అయిదు




## మాటల సర్వే

పురుషులు స్త్రీల గురించి ఎక్కువగా మాట్లాడుకుంటూరా లేక స్త్రీలు పురుషుల గురించి ఎక్కువగా మాట్లాడుకుంటూరా? ఈ అనుమానం కొందరు మానసిక వైద్యులకు వచ్చి ఈ విషయంపై సర్వే జరిపారా? ఆ సర్వేలో పురుషుల కంటే మూడు రెట్లు ఎక్కువగా స్త్రీలు పురుషుల గురించి మాట్లాడుకుంటారని తెలిసిందట! ఇదేదో చాలా తమాషా అయిన సర్వేకదూ!

— జూపిటర్

కిలోమీటర్ల వేగంతో నడుపుతాడు. అంటే సరాసరి వేగం నలభై. ఏడు కిలోమీటర్ల దూరానికి అంత టైం చాలు''

''కొంచెం లేటయితే — లేక ఫాస్టుగా నడిపితే—''

''ఏమీ మునిగిపోదు — కొంచెం ముందో వెనకో పోతాడు''

''నేనేం చెయ్యాలి...'' మేఘన అంది.

''సరిగ్గా పదిన్నరకు మీరు ఆ 'అప్' రోడ్డు దగ్గరకు వచ్చేయండి. అక్కడికో ఫర్లాంగు దూరంలో రాళ్ళ గుట్ట వుంది. అక్కడ నిలబడి, కాలిపోయే కారు, ఆ కారులో సూపర్ డూపర్ దర్శకుడు పతంజలి కలికంలోకి లేకుండా మసిలయిపోయే కమనీయ దృశ్యంచూసి ఆనందిద్దాం...'

మేఘన వెళ్ళిపోడానికి లేచింది.

''నాకో కించిత్ విచారం—'' అన్నాడు రామ్‌కింకర్!

''... ...'' ఏమిటన్నట్టు చూసింది మేఘన.

''చక్కటి కొత్త మారుతి 1000 కారు కాలిపోతుందే నని...

* * *

రామ్‌కింకర్ తన పని పూర్తిచేసాడు.

రాత్రి పదిన్నర...

బంజారా హిల్ 'అప్' రోడ్డు దగ్గర రామ్‌కింకర్ నిలబడి వున్నాడు. ప్రక్కనే మేఘన వుంది.

ఒకటీ అరా కార్లు అప్పుడప్పుడూ ఆ రోడ్డు మీద దూసుకుపోతున్నాయి.

దూరంగా చూపిస్తూ అన్నాడు రాంకింకర్, మేఘనతో.

''అదిగో పతంజలి మృత్యు వాహనం...'

మారుతి 1000 కారు దూరంగా కనబడింది. 'అప్' రోడ్ సమీపిస్తోంది.

''మేడమ్ కొన్ని క్షణాలు. మీ బంగారు కల సారూప్యం కావడానికి... అప్పుడీ దీనుడిని మర్చిపోకండేం...'' అన్నాడు కన్ను గీటుతూ రామ్‌కింకర్.

చీకటిలో అది చూసి వుండదు మేఘన.

కారు దగ్గరవుతున్న కొద్దీ ఉత్కంఠ, రామ్‌కింకర్లో. మేఘన ఇంకా ఎక్కువ 'స్ట్రెస్'కు గురవుతోందని ఊహించాడు.

కారు హెడ్‌లైట్ సర్‌మని వాళ్ళని దాటిపోయాయి.

కారు పేలిపోలేదు...

ఏమీ జరగలేదు...

''డోన్ట్ వర్రీ! ఇంటికెళ్ళే లోపల పేలడం ఖాయం...'' భరోసా ఇచ్చాడు రామ్‌కింకర్.

అయితే అతననుకోనిది జరిగింది.

వంద గజాల దూరంలో కారు ఆగిపోయింది.

కళ్ళు పెద్దవి చేసుకుని చూశాడు రామ్‌కింకర్.

కారు ఎందుకాగిపోయింది?

పతంజలి కారు దిగాడు.

టైర్లు చెక్ చేసాడు. వెనక డిక్కీతీసి ఏదో వెతికాడు.

"నీ ప్లాన్ ఫ్లాప్ అయింది..." కోపంగా అంది మేఘన.

"అలా జరగడానికి వీల్లేదు. నా ప్లాన్ పకడ్బందీ..."

"ఊరికే వాక్కు. వెళ్ళి చూడు — నీ బాంబు వుందో చల్లబడిపోయిందో — చెర్లో ఈది మరీ తీసుకెళ్ళావు"

"అయినా ఏమీ కాదు—"

"ఉష్... వెళ్ళి చూడు ఏమయిందో. ఆ కారు పేలాలి. లేదా నీ బుర్ర నే పేలుస్తా..."

చీకటి వెలుగులలో మెరుస్తున్న, ఆమె చేతిలో రివాల్వర్ చూసి అదిరిపడ్డాడు రావ్‌ుకింకర్.

గబగబా కారు దగ్గరకు వెళ్ళాడు.

"ట్రబులా సార్..." అడిగాడు పతంజలిని.

"ఎస్... వెధవ ఇండియన్ కార్లు. చెప్పాపెట్టకుండా ఆగిపోతాయి. అందులో పేద్ద మా...రు...తి.

"నేను చూడనా సార్—"

"ఎవడు చూసినా అంతే — ఈ ఇనుప ముద్దునిక్కడే వదిలేసి వెళ్ళిపోతా"

"తొందరొద్దు సార్ — నేను చూస్తాను'

రావ్‌ుకింకర్‌కు కంగారుగా వుంది. ఆ బాంబు పేలకపోతే రిపేరు చేసేటప్పుడు బయటపడుతుంది. అది తీసి పడేయ్యాలి. తర్వాత ఇంకో ప్లాను ఆలోచించవచ్చు.

కారు ముందుకు వచ్చి బోనట్ ఎత్తాడు.


అంతకుముందే పతంజలి కారుకు దూరంగా నడిచి రాళ్ళ గుట్ట దగ్గరగా వెళ్ళాడు.

అప్పుడు అనుకోనివి రెండు జరిగాయి.

కారు ముందు భాగంలో పెద్ద విస్ఫోటం.

.. రావ్‌ుకింకర్ ఎగిరి అవతలపడ్డాడు రక్తపు మడుగులో.

అక్కడ రాళ్ళ గుట్ట దగ్గర వున్న



'మేఘన'తో కరచాలనం చేసాడు పతంజలి.

* * *

స్పృహలోకి వచ్చాడు రామ్‌కింకర్. చుట్టూ చూశాడు. ఆసుపత్రి గది.

నెమ్మది నెమ్మదిగా అంతా గుర్తుకువస్తోంది.

పతంజలి కారు అర్థాంతరంగా ఆగిపోవడం — తను బోనెట్ ఎత్తడం, బాంబు పేలడం. ఆ తర్వాత అంతా బ్లాకవుట్...

కళ్ళు తెరిచిన రామ్‌కింకర్ ఉలిక్కిపడ్డాడు.

ఎదురుగా పతంజలి.

ప్రక్కన మేఘన.

మరి పోలీసులేరీ?

వెనక ఎక్కడో వుండుంటారు!

ఆఖర్లోనేగా వాళ్ళు వచ్చేది!!

పతంజలి డాక్టర్‌ను అడుగుతున్నాడు.

''రాత్రి నా కారు బాగుచేస్తానంటూ వచ్చాడు. పూర్ ఫెలో — ఇలా అయ్యాడు. ప్రమాదమేమీ లేదుగా...''

డాక్టర్ అన్నాడు.

''ప్రాణ ప్రమాదమేమీ లేదు. బాంబు పేలడంతో ఇతని కాళ్ళు చేతులూ తెగిపోయాయి.''

రామ్‌కింకర్ కంగారుగా కాళ్ళు చేతులూ ఆడించాడు.

లేవు...

డాక్టరింకా చెబుతున్నాడు. ''షాక్‌వల్ల మాట పోయింది...''

''మరి వినికిడి — చూపు — జ్ఞాపకశక్తి...''

''వాటికేం పర్వాలేదు. అవి వున్నాయి...''

డాక్టర్ రామ్‌కింకర్ పల్స్‌చూసి, బి.పి చూసి, నర్సుకు ఇంజక్షన్ ఇమ్మని వెళ్ళిపోయాడు.

పతంజలి నవ్వుతూ చూసి అన్నాడు రామ్‌కింకర్‌తో.

''నేను ఏస్ డైరెక్టర్ని. నా డైరెక్షన్ ఎప్పుడూ మిస్ డైరెక్షన్ కాలేదు''

అర్థం కానట్టు చూసాడు రామ్‌కింకర్ — ది డేంజరస్ మేన్.

''నేనూ, మేఘనా కలిసే ఇదంతా చేసాం''

రామ్‌కింకర్ కళ్ళు వింతగా తిరిగాయి.

''మిస్టర్ కింకర్! నీ పేరు రాం కింకర్ అని పొరబాటుగా పెట్టుంటారు — మీ అమ్మా నాన్నా — నీ పేరు యమ కింకర్ అంటే బాగుండేది. నీకు 'వర్షణ' అన్న పేరు గుర్తుందా?''

రామ్‌కింకర్ తెలుసన్నట్టు కళ్ళు తిప్పాడు.

''ఆ వర్షణ మేఘన చెల్లెలు. క్రిందటేడాది మార్చిలో మేము యూరప్ అండ్ అమెరికా టూరు వెళ్ళాం. అంతకుముందే వర్షణను నువ్వు పెళ్ళి చేసుకున్నావు...''

రామ్‌కింకర్‌కు అంతా గుర్తుకొస్తోంది.

వర్షణతో తన పరిచయం. ఆ తర్వాత ప్రేమ. అది వర్షణ తల్లిదండ్రులకు నచ్చకపోవడం. వర్షణ ఘర్షణపడి ఇంట్లోంచి వచ్చేయడం. తనతో కొంతకాలం కాపురం.

తర్వాత తన పథకం ప్రకారం ఆమె జీవితాన్ని పెద్ద మొత్తానికి భీమా చెయ్యడం. ఇంట్లో వాళ్ళు కోపంతో వున్నారు కాబట్టి — రాకపోకలు లేకపోవడం.

ఒక మంచిరోజు చూసుకుని గ్యాసు సిలిండర్ పేలిపోవడం. ఆ తర్వాత — పాలసీ డబ్బు... వర్షణ జీవితభీమా సొమ్ము...

"ఇన్నాళ్ళయిన తర్వాత ఇప్పుడేమిటని ఆలోచిస్తున్నావా కింకర్ — వర్షణ ఇంట్లోంచి వెళ్ళిపోయినట్టు మాకూ తెలీదు. నేనూ, మేఘనా చాలాకాలం దేశంలో లేము. వచ్చిన తర్వాత పుట్టింటికి వెళ్ళింది మేఘన. అక్కడ తెలిసింది, నీ నిర్వాకం. నువ్వు చట్టానికి కళ్ళు లేవు అనుకున్నావు కాని, జనానికి నోళ్ళున్నాయి. నీ మొదటి భార్య ఏటిలో పడి చచ్చింది ప్రమాదంవల్ల కాదని అలాగే వర్షణను కూడా అంతం చేసావని మా అనుమానం దృఢమైంది.

మేఘనను నీ దగ్గరకు పంపాను. నీ క్రిమినల్ బ్రెయిన్ సంగతి తెలిసిపోయింది.

ప్లాను ఆలోచించి, మేఘన ఏక్టర్‌గా నా డైరెక్షన్లో ఈ 'ఆపరేషన్ బ్లాస్ట్' అమలుచేసాం"

రావ్‌కింకర్ అయోమయంగా చూస్తున్నాడు, మేఘనవైపు.

మేఘన అంది "మీ క్రిమినల్స్ అంతా ఒకేలా ఆలోచిస్తారులా వుంది. 'నా భర్తను చంపాలి' అనగానే నీకది చాలా సహజంగా అనిపించి వుండవచ్చు. అందుకే మా ట్రాప్‌లో పడిపోయావ్"

"నీ ట్రీట్‌మెంట్ ఖర్చు సంగతి భయపడకు. అది నే అరేంజ్ చేసా" అంటూ బయటకు నడిచాడు డైరెక్షన్స్ డైరెక్టర్ పతంజలి.

షాక్‌తో బుర్ర తిరిగిపోయి రావ్‌కింకర్ స్పృహ తప్పాడు — మళ్ళీ.

❋

## నిజాయితీ!



ఓ కార్లఫ్యాక్టరీ ప్రారంభానికొచ్చిన మంత్రిగారికి ఒకారు బహుమానంగా ఇవ్వబోయిన ఫ్యాక్టరీ యజమానితో సిన్సియర్‌గా చెప్పాడు మంత్రి నేనేదీ ఊరికే తీసుకోము.

"పోనీ ఓ పదిరూపాయలిచ్చి తీసుకోండి."

"అలా అన్నారు బావుంది. ఈ ఇరవై తీసుకుని రెండుకార్లు ఇవ్వండి."

"...!?!"

—ఎం.వి.కిరణ్ కుమార్ (విజయవాడ)